జిల్లాకు వైద్య కళాశాల మంజూరు

మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాకు వైద్య కళాశాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం అంగీకారం తెలియజేసిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. కురుపాం ఇంజనీరింగ్ కాలేజీని పూర్తి చేయుటకు ముఖ్య మంత్రి చర్యలు చేపట్టారని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక లయన్స్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో గొప్ప సంతృప్తి వస్తుందన్నారు. చిన్నారులను బంగారు ముద్దగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులే అన్నారు. గురువులు చూపిన మార్గంలో విద్యార్థులు ఉంటారని ఆమె చెప్పారు. పిల్లల్లో ఫోన్, ఇతర యాంత్రిక పరికరాల వినియోగం అవసరానికి మించి ఉండకుండా చూడాలని ఆమె కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉపాధ్యాయులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి అలవాట్లు నేర్పించాలని, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉంచాలని కోరారు.పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. బ్రతుకు విలువ, మెతుకు విలువ నేర్పినవారు నా గురువులు అన్నారు. "మా జీవిత శిల్పులు మీరు" అన్నారు. విద్యా శాఖ మంత్రి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉంచినందుకు అభినందించారు. జాతీయ స్థాయిలో సర్వేలో కనీస అభ్యసన స్థాయిలో పదవ స్థానంలో ఉన్నామని ఆయన చెప్పారు. ఉపాధ్యాయుడు అదృశ్య శక్తిగా ఉంటారని ఆయన తెలిపారు.గురువు తయారు చేసిన శిష్యులు సమాజానికి మార్గదర్శిగా, ఆదర్శప్రాయుడుగా, వివిధ హోదాల్లో ఉంటారని ఆయన చెప్పారు. జిల్లా విద్యా శాఖ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులను దత్తత తీసుకోవాలని కోరారు. ఉత్తమ ఉపాధ్యాయులను జ్ఞాపిక, దుశ్శాలువతో సత్కరించారు. వివిధ పాఠశాలలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ ల బోర్డు డైరెక్టర్లు గొట్టాపు వెంకట నాయుడు, రామ కృష్ణ, సర్వ శిక్షా అభియాన్ ఏ.పి.సి టి.తేజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని తాళ్ల బురిడి సబ్ స్టేషన్ పరిధిలో గల డీకే పట్నం ఫీడర్ ,గంగాపురం ఫీడర్ లో ఉన్న 11 కె.వి లైన్ లో మొక్కల తొలగింపు అలాగే నిర్వహణ దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ కే గోపాల్ రావు నాయుడు ఆదేశాల మేరకు పనులు చేపడుతున్నట్లు మండల ఏ ఈ రామారావు తెలిపారు. ఉదయం నుంచి సిబ్బంది ఆయా పనుల్లో ఉంటారని విద్యుత్ అంతరాయానికి గమనించి ప్రజల సహకరించాలని కోరారు. ఈ పనులు మూలంగా డీకే పట్నం, డోకి శీల, గోచక్క ,గంగాపురం, కోరి, ములగ, తాళ్లబురిడి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అన్నారు.

అవార్డు ఎంపికలో గిరిజన పాఠశాల ఉపాధ్యాయులకు అన్యాయం

గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు సురేష్

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో ఉన్న పార్వతీపురం మన్యం విజయనగరం ఉమ్మడి జిల్లాలో ఎంతో గొప్పగా చెప్పుకునే మన మన్యం జిల్లాలో ఎక్కువగా గిరిజన సంబంధించిన పాఠశాలలో ఉండి అందులో నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వాళ్ళ విద్యాబుద్ధులు నేర్పుస్నటువంటి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ఎంపికలో తీవ్ర అన్యాయం జరగడం చాలా విచారకరమని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ అన్నారు. వెంటనే ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని, జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో చూసుకుంటే అధికంగా గిరిజన ఉపాధ్యాయులే ఉన్నారని, తక్కువ మందికి ఎంపిక చేయడం సరైంది కాదని, ప్రతి ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక విషయంలో గిరిజన ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందించి ఎంపిక చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు.

గెడ్డ దాటితేనే... గిరి విద్యార్థులకు చదువులు

భయాందోళనలో తల్లితండ్రులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : చదువుకోవాలని ఆసక్తి ఉన్న పాఠశాలకు వెళ్లాలంటే ప్రమాదకర గెడ్డ దాటాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలం వస్తే చాలు ఆ గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన నడుమ తమ తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారు. గ్రామం నుంచి పాఠశాలకు వెళ్లే మార్గంలో గెడ్డ ప్రవహిస్తుండడంతో ప్రతిరోజు విద్యార్థులు గెడ్డను దాటుకుంటూ ప్రాణాలకు తెగించి పాఠశాలకు చేరుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదం జరగపోయినప్పటికీ ,గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తే మాత్రం ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని తక్షణమే దీనిపై కాజ్వే ఉంచాలని సిపిఎం పార్టీ నాయకులు వి .రాము డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల గ్రామంలో పర్యటించి వాస్తవ పరిస్థితులను ఆయన తెలుసుకున్నారు. సంధి వలస గిరిజన గ్రామం నుంచి వెలగవలస గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ప్రతిరోజు 20 మంది విద్యార్థులు చదువుకునేందుకు వెళ్తున్నారు. వీరంతా చిన్న పిల్లలు కావడంతో గడ్డ దాటే సమయంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని తల్లితండ్రులతో పాటు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లో గడ్డపై కాజ్వే నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని నాయకులు చెప్పడం తప్ప నేటికీ పనులు జరగకపోవడం ఏమిటని అయినా ప్రశ్నిస్తున్నారు. అలాగే సంధి వలసిన నుంచి వెలగవలస వరకు అనుసంధాన రోడ్డు ఏర్పాటు చేసి గడ్డపై కాజ్వే నిర్మించాలని డిమాండ్ చేశారు.

గురువులకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-సీతంపేట:గురుపూజోత్సవ దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అరినాన ప్రకాశం మాస్టారు మరియు చుక్కల దుర్గాప్రసాద్ మాస్టారుకు శుక్రవారం వేమకోటి సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువుల వలన ఎంతో మంది విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్న సక్రాలకు ఎదిగారని గురువులును గౌరవించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంలో నేమాస్త్రం వినియోగం ఎంతో మేలు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో తురకనాయుడు వలస పంచాయతీలో వ్యవసాయ నిపుణులు హెచ్.ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేమాస్త్రం తయారు చేయుడం జరిగింది అనంతరం తయారు చేయు విధానం గూర్చి రైతులకు తెలియజేసిన అయన నేమాస్త్రం తయారీ కోసం 140 లీటర్ల నీరు,10లీటర్ల గ్మోరీత్రం 2 కిలోల పేడ 8 వేపాకు కిలోల తీసుకొవాలని అన్నారు.ముందుగా ఒక ఒక డ్రమ్మును తీసుకొని అందులో పేడను కలిపి తరువాత గ్మోరీత్రమును వేసి అనంతరం నీటిని పోసి ఆ తరువాత ముద్దగా చేసిన వేపాకును దానిలో వేసి మూతను వేసి సుమారు ఆ ద్రావనాన్ని మూడు రోజులపాటు నిల్వ ఉంచుకోవాలని అనంతరం ఆ ద్రావనాన్ని వడకట్టి పంట పొలంలో పిచికారి చేసినట్లయితే ఏవిధమైన చీడ పురుగులు ఉండదని తద్వారా అధిక పంట దిగుబడి వస్తుందని అన్నారు. అనంతరం రైతులకు ముందుగా తయారు చేసి ఉంచిన దశపర్ని ద్రావణం ను పంచిపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్. గౌరునాయుడు ఉమామహేశ్వరీ పలువురు రైతులు పాల్గొన్నారు.

టీచర్స్ డే వేడుకల్లో అంగన్వాడీ చిన్నారులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులు టీచర్స్ డేలో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. మండల పట్టణ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి జగన్నాథపురంలో గల అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్త ఆధ్వర్యంలో చిన్నారులు ప్రత్యేక వేషధారణతో అందర్నీ ఆకట్టుకున్నారు. టీచర్స్ డే ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ బాల్యం నుంచే వారి బంగారు భవిష్యత్తు కోసం అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ ఉఫాద్యాయుడుగా శంకర్రావు

విశాలాంధ్ర-కురుపాం : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను మండలంలోని మర్రిపల్లి పంచాయతీ కాగుమానుగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతులు మీదుగా ఉఫాద్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా అందుకున్నారు. అవార్డు గ్రహీత తోట శంకర్రావు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నుండి నేటివరకు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఏ పాఠశాలలో పనిచేసిన, ఏ తరగతి కి బోధించిన ముందుగా విద్యార్థులకు విషయ పరంగా ఏమి తెలుసు, నేను వారికి ఏమి చెప్పాలి, ఎలా చెప్పాలి, మొదలగు విషయాలు ను ముందుగా తెలుసుకొని వారికి అర్థమైన రీతిలో టి ఎల్ఎం ఉపయోగిస్తూ సరళమైన భాషలో భోదనాభ్యాసన ప్రక్రియల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉన్నతంగా ఎదగటానికి తనవంతు కృషి చేసి సఫలీకృతుడై, పాఠశాల అడ్మినిస్ట్రేషన్ విషయంలోనూ, విద్యార్థులు క్రమశిక్షణ విషయం లోనూ ముందుండి పాఠశాలను నడిపించడం లోనూ విజయవంతం కాగలిగారు. ఈయన కురుపాం మండలం గుమ్మ పంచాయతీ గుమ్మ గదబవలస గ్రామానికి చెందిన తోట శంకరరావు చెందినవారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

విశాలాంధ్ర-కురుపాం : స్థానిక జామియా మసీదులో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా ముస్లిం సోదరులంతా మత గురువు దిల్ మహమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ముస్లిం సోదరులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, జీవన శైలి గురించి వివరించారు. ఆయన జన్మదినం నాడే పండగను జరుపుకోవడానికి గల ఆవశ్యకత తెలిపారు. అనంతరం శివన్నపేట మసీదు నుంచి రావాడ రోడ్డు జంక్షన్ వరకు ముస్లిం సోదరుల కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షేక్ గౌస్, షేక్ జిలాని, షేక్ నిసార్, షేక్ నూరేళ్ళ, షేక్ ఆదిల్, ఇమ్రాన్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

వెలమవారివీధిలో ఘనంగా అన్నసంతర్పణ

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ప్రధాన రోడ్డులో గల వెలమవారి వినాయక విగ్రహం వద్ద మెగా అన్న సంతర్పణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి అనుపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్ధరాత్రి వరకు మేళతాళాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో పటాస్ సామాగ్రితో భారీఎత్తున నిర్వహించి సువర్ణముఖి నదిలో నిమజ్జనం చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు చెలికాని గోపాలకృష్ణ, కన్నారావులు పర్యవేక్షణలో పెద్ద ఎత్తున కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. నేడు శనివారం గూడెం వీధిలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం రాత్రి వినాయక విగ్రహ నిమజ్జనం కూడా జరుగుతుందని తెలిపారు.

ప్రిన్సిపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర-చింతూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్ బాబు కు ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ప్రధానం చేసింది. రాజమండ్రి లో ఆనంకళాక్షేత్రం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అభినందన సభలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ సాంస్కృతిక మంత్రి శ్రీ కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఆయన మెమెంటో, ప్రశంసాపత్రం, గోల్డ్ మెడల్ తో పాటుగా 20 వేల రూపాయలు చెక్ కూడా బహుకరించారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్ బాబు సేవనీరతిని, విద్యార్థులు అభివృద్ధికి గల అంకిత భావాన్ని కొనియాడారు.

ఘనంగా ఎల్ఐసీ వారోత్సవాలు

విశాలాంధ్ర-దేవీపట్నం : ఎల్ఐసీ వారోత్సవాల్లో సామాజిక సేవలో భాగంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత గ్రామాలైన, దేవీపట్నం మండలం గానుగొలగొంది మరియు మూలపాడు గ్రామాల్లో నిర్వాసితులకు ఎల్ఐసీ రాజమండ్రి డివిజన్ ఎస్డీఎం సత్యనారాయణ సాహు మరియు స్థానిక సర్పంచ్ కుంజం రాజమణి చేతుల మీదుగా నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎస్డీఎం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎల్ఐసీ ద్వారా జీవితానికి బీమా రక్షణ కల్పించుకుని ఆర్థిక ప్రయోజనాలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 100 నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సేల్స్ మేనేజర్ శర్మ, గోకవరం బీఎం సూర్యనారాయణ, ఏబీఎం కోటేశ్వరరావు, మేనేజర్లు రేఖ, రంగనాయకులు, శ్రీకిరణ్, సుధాకర్, కిషోర్, గన్నెయ్య, విశ్వనాథ్, మాథ్యూస్, ఏజెంట్ యూనియన్ నాయకులు నాగరాజు, ఏజెంట్స్ విష్ణుమూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించిన వ్యక్తి సర్వేపల్లి

మండల విద్యాశాఖ అధికారులు సుందర్రావు, గెన్ను

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని మండల విద్యాశాఖ అధికారులు సుందర్రావు, గెన్ను చెప్పారు. మండల కేంద్రం స్కూల్ కాంప్లెక్స్ లో మండల ఉపాధ్యాయులు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ అలవర్చి జీవితాన్ని నడిపించే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకొస్తారని చెప్పారు. ఉపాధ్యాయుడిగా పని చేస్తూ రాష్ట్రపతిగా ఎదిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అటువంటి మహనీయుని జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఉపాధ్యాయులకు గర్వకారణం అన్నారు. విద్యార్థులను బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. తొలుత డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారని, రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశానికి రాష్ట్రపతి పదవి అలంకరించిన మహనీయుడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి.శేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే భాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.అప్పనమ్మ ,కె.శకుంతల,జి.హారతి, కె.శైలజ, ఎమ్. నాగమోహన్ రావు, ఆర్. మౌనిక,జి.సాయి కుమార్, బి.శ్రీనివాసరావు, ఎన్.ఆనంద్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లిలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు డాక్టర్ "సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి అధ్యక్షతన శుక్రవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్.కృష్ణయ్యతో కలసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి డాక్టర్ "సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను మార్గదర్శకునిగా తెలుసుకోవడమే కాకుండా స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా గురువుల గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ కృష్ణయ్య చింతపల్లి యొక్క విశిష్టమైన చరిత్రకు సంబంధించిన గీతని(పాటను) రచించారు. ఈ గీతానికి (పాటకు) కళాశాల ప్రధానాచార్యురాలు గీత రచయిత ఎన్. కృష్ణయ్య గార్ల చేతుల మీదుగా కళాశాల అధ్యాపకుల సమక్షంలో సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో ఇటీవల సంభవించిన శబరి గోదావరి నదుల వరద ముంపు గ్రామాలలో ఎమ్మెల్యే శిరీష దేవి మట్టం విజయభాస్కర్ శుక్రవారం పర్యటించారు. వరద ముంపు మండలాలైన వి ఆర్ పురం కూనవరం, గ్రామాలలో వడ్డీ గూడెం వెళ్లే మార్గంలోని ప్రమాదకరమైన కల్వర్టు మీద ట్రాక్టర్ పై వెళ్లి వడ్డీగూడెం ప్రజలను ఎమ్మెల్యే శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మట్టం విజయభాస్కర్ పరామర్శించారు, అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదటిగా అసెంబ్లీలో రంపచోడవరం నుండి పోలవరం గురించి ప్రస్తావించాను పోలవరం ప్యాకేజీ 800 కోట్లు రూపాయలు ఇవ్వడం జరిగింది తమకు విధితమే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శబరి గోదావరి వరదలు సంభవించినప్పుడు తక్షణ సహాయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి 3000 రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు , వరదలు వచ్చి నెల రోజులు గడుస్తున్న వరద బియ్యం ఇవ్వలేదని తెలపగా: వెంటనే స్పందించి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ కార్డు లేని కుటుంబానికి రెండు మూడు రోజుల్లో 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేసే బాధ్యత తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు, పోలవరం ప్యాకేజీ స్ట్రక్చర్ వాల్యూషన్ రానివారికి ప్యాకేజీ అందే విధంగా చర్యలు తీసుకుంటాం పోలవరం ముంపుకు గురి అవుతున్న ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టించే వరకు సొంత బాధ్యతగా తీసుకొని సీఎం దృష్టికి తీసుకువెళ్లి మీకు రావలసిన ఉపాధి అందే విధంగా చేస్తామని గ్రామస్తులకు తెలియజేశారు వరదలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ పునరావస కేంద్రాలకు వెళ్లాలని చేపలు వేటకు నదిపై ప్రయాణాలు చేయకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాణ దన నష్టం లేకుండా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సోలాభం పంచాయతీలో చివరి గ్రామానికి గ్రావెల్ రోడ్డు మంజూరు

విశాలాంధ్ర-జిమాడుగుల : జి. మాడుగుల మండలం సోలాభం పంచాయతీ మల్లెపాడు గ్రామంలో మండల పెసా మండల అధ్యక్షులు లకే రామకృష్ణ మరియు పెసా కార్యవర్గం సభ్యులు మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించారు. సోలాభం పంచాయతీ మొత్తం-56 గ్రామాలు ఉన్నాయి. చివరి గ్రామం-మల్లెపాడు చెప్పుకోవాలి అభివృద్ధి ఆ మదు దూరంలో ఉంది. పెసా మండల అధ్యక్షులు లకే రామకృష్ణ మాట్లాడుతూ చాలాకాలం క్రితం కింతలు నుండి సోలాభం(వయా) మల్లెపాడు వరకు రోడ్డు మంజూరు శిలాఫల్కాలు వేసిన దృశ్యాలు ఉన్నాయి. ఆనాటి తరం నుండి నేటితరం వరకు మల్లెపాడు గ్రామం అభివృద్ధి జరగలేదు. వర్షాలు పడుతున్న సమయం లో గడ్డలు పొంగి పోర్లతున్న సమయం లో వంతెనపైన ఒక ఆశ వర్కర్ సాహసం చేస్తూ మల్లెపాడు గ్రామంలో వైద్యం కోసం సందర్శించడం జరిగింది. గ్రీవెన్స్ అర్జీ మోక్షంతో రోడ్డు మంజూరు జరిగింది. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కి గ్రామస్తులు, పెసా సభ్యులు అభినందనలు తెలియజేసారు. ఈరోడ్డు తొందరగా ప్రారంభించాలని కోరుకుంటున్నాము, పాడేరు డివిజన్ ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మరియు ఫారెస్ట్ శాఖ వారు కూడా ధన్యవాదములు తెలియజేశారు. గానుగు రోలు నుండి సిరిపురం వరకు గ్రీవెన్స్ అర్జీలు పెసా గ్రామ సభ తీర్మానం పెట్టారు. మైదాన ప్రాంతం పోవాలన్న కూడా చాలా దగ్గర మార్గం ఉంది ఇసుక ఐరన్ సిమెంట్ పిక్క రాయి గిరిజన ప్రాంతం పండిన దినుసులు అమ్ముకోవాలన్న మైదాన ప్రాంతానికి పోవుటకు మార్గం కావాలని జిల్లా కలెక్టర్‌కి కోరుకుంటున్నాము గ్రామస్తులు నేరుగా అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోలాభం మాజీ ఎంపీటీసీ లకే బాలయ్య దొర వనభారంగి పాడు క్లస్టర్ పెసా ఉపా ధ్యక్షులు గౌరవ చిరంజీవి నాయుడు, సోలాభం క్లస్టర్ పెసా ఉపాధ్యక్షులు గంగాపూజారి అప్పలరాజు పెసా కార్యదర్శి రీమలి తిరుపతి రావు, మత్య కొండబాబు జి. నిలకంతం నాయుడు గ్రామస్తులు సత్యనారాయణ, రాంబాబు, నారాయణ రావు బాలరాజు కుమారి బాలన్న మత్యమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోండి

రైతులకు సూచిస్తున్న సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. పంచాయితీ లోని చిన్నగెడ్డ (సచివాలయం - 2) గ్రామంలో శుక్రవారం ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కొర్ర మోహన్, కార్యదర్శి బాలకృష్ణ లతో కలిసి రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఎరువులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, మైనార్టీ సెల్ నాయకుడు చిన కాసిం వల్లి, వాలంటీర్ల సంఘం మాజీ అధ్యక్షుడు వేములపూడి పరమేష్, వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అడగరపల్లి రోడ్డు మంజూరుకు వినతిపత్రం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం వంచల ప ం చా య తీ అడగరపల్లి యూత్ సభ్యులు పాడేరు టిడిపి పార్టీ కార్యాలయం నందు టిడిపి జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరుని కలిసి అడగరాపల్లి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగిందిని, రోడ్డు మంజూరుకు ఆమె సానుకూలంగా స్పందించారని జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడ మధు కుమార్, టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అడగరాపల్లి యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న శ్రీను జన్మదిన వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్స్

విశాలాంధ్ర-పాలకొండ : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం విజయనగరంలో జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో శుభాకాంక్షలు తెలుపుతున్న పాలకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐదవ వార్డ్ కౌన్సిలర్ వెలమల మన్మధరావు తో పాటు కౌన్సిలర్స్ కడగల వెంకటరమణ భాసూరు కాంతారావు రియల్ ఎస్టేట్ కొండదాడి మధుబాబు తదితరులు ఉన్నారు.

బోరు బాగుచేయండి బాబో

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపాలిటీ నవిరి ఎస్సీ కాలనీలో ఆరవ వార్డు దాదాపు బోరు పోయి 25 రోజులు అవుతుంది కానీ మున్సిపాలిటీ అధికారులు కానీ మున్సిపాలిటీ సిబ్బంది గానీ ఎవరు కూడా పట్టించుకోవట్లేదని అలాగే తక్షణమే నవిరి ఎస్సీ కాలనీలో బోరు బాగు చేసి తాగునీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు. కొళాయి నీరు ఆరు, ఏడు రోజులకి రావడం వలన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకొని బోరు బాగు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. సంఘం కోరారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి 30 వార్డులు కూడా పూడికలు తీసి వర్షాలు మొదలైనందువలన దోమలు ఈగలు మొదలయ్యాయి వాటి వలన విష జ్వరాలు వచ్చే పరిస్థితి ఉంది అలాగే నవీరి కాలనీలో కాలువలో పూడికలు తీయకపోవడం వల్ల ప్రజలు విషజ్వరాలు పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసిటీయు దామోదర్‌రావు, మరియు జ్యోతి ,రాములమ్మ ,మంగా, లక్ష్మి ,దీన ,పరిమళ ,సూరయ్య, వర్షిని, భవాని తదితరులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ముస్లిము సోదరులకు ఎంతో ప్రధాన్యత గల ఈద్ మీలాదుల్ నబీ (మొహమ్మద్ ప్రవక్త వారి జన్మదిన వేడుక)లో పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం పాలకొండ రోడ్ లో గల జామియా మస్జీద్ వద్ద ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని ప్రత్యేక నమాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. మీలాదుల్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తర్కి లాంటి దేశంలో ఈద్ మీలాదుల్ నబీ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని, అదే మాదిరి మన దేశంలో అనేక చోట్ల ఈ వేడుకలు జరుగుతాయని, మన పార్వతీపురంలో కూడా ఇంత ఘనంగా జరగటం చాలా సంతోషం కలిగిందని, అందులో నేను పాలు పంచు కోవటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. అల్లా ఆశీస్సులు మనఅందరి మీద ఉంటాయని అన్నారు. భారతదేశం సెక్యూలరిజం కలిగిన దేశం అని, అందరం కలిసికట్టుగా సోదరాభావంతో కలిసి మెలిసి జీవిస్తున్నామని అన్నారు. నేను అనేక దర్గాలు, మస్జీద్లు సందర్శించి నమాజ్ కార్యక్రమాల్లో పాల్గొన్నానని అన్నారు. ప్రవక్త గారు చూపించిన శాంతి, సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే తో పాటు టిడిపి పెద్దలు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు, నాయకులకు, కార్యకర్తలకు ముస్లిం కమ్యూనిటీ జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ ఇబ్రహిం, కుల పెద్దలు, కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు ధన్యవాదములు తెలియచేశారు.

రైతులకు అండగా నిలుద్దాం : వైసిపి మండల అధ్యక్షులు పరశురాం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : రైతులకు అండగా నిరుద్దామని వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పరశురాం అన్నారు. శుక్రవారం రైతు సమస్యలపై మండల వైసీపీ శ్రేణులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయానికి ఖండిస్తూ ఈనెల 9న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన ర్యాలీకు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా రైతులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని చెప్పారు. రైతులకు కనీస అవసరాలు కూడా ప్రభుత్వం తీర్చలేక పోతుందని అన్నారు. రైతు సేవ కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు స్టాక్ లేని పరిస్థితులు ఉన్నాయని దీంతో భవనాలు ఖాళీగా కనిపిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా నిర్వహిస్తున్న ర్యాలీకు మండల ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచ్లు, మండల నాయకులు, కార్యకర్తలు హాజరై రైతులకు మద్దతుగా నివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, సూపర్ ఎంపీపీ సింహాచలం, సూపర్ జడ్పిటిసి కృష్ణారావు, సూపర్ వైస్ ఎంపీపీ నరేష్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించడంలో పారదర్శకత పాటించండి

ఐసిడిఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి

విశాలాంధ్ర-చింతపల్లి : గర్భిణీలు, బాలింతలు, శిశువులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీలు పారదర్శకతను పాటించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి. చిన్మయిదేవి అన్నారు. చింతపల్లి వచ్చిన ఆమె ముందుగా స్థానిక గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, అదే క్రమంలో రామాలయం వీధి అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార సరఫరా విధానాన్ని, పిల్లల ఎత్తు, బరువులు తూచిన విధానాన్ని పరిశీలించడంతోపాటు, కిచెన్ గార్డెన్ ను గమనించి అంగన్వాడీలకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి సొంత భవనాలకు ఎలక్ట్రికల్ స్మార్ట్ మీటర్లు జారీ చేసినందున వాటి నెలసరి బిల్లుల విషయంలో సలహాలు, తీసుకోవలసిన చర్యలపై అంగన్వాడీలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదే క్రమంలో స్థానిక బాలసదనం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహార నిలవాలని గురించి తెలుసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిడిపిఓ సి. హెచ్.శ్రీదేవి, నర్సీపట్నం సిడిపిఓ జి.రమణి, స్థానిక పర్యవేక్షకురాళ్ళు డీ జయ భారతి, ఎస్ గౌరీ, ఎం లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్ వినియోగిస్తే వినాశనమే : ఏఎస్పీ అంకితా సురాన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : డ్రగ్స్ వినియోగిస్తే వినాశనమే నని పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన అన్నారు. శుక్రవారం పార్వతీపురంలోని వాసవి గాయత్రి డిగ్రీ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె యుక్త వయసులో ప్రేమ ఆకర్షణ, బెట్టింగ్, సిగరెట్, మందు, గంజాయి తదితర డ్రగ్స్ వినియోగం, బెట్టింగ్ తదితర చెడు వ్యసనాలలో కూరుకుపోయి వాటి నుండి బయట పడలేక ఆత్మహత్యకు ప్రయత్నించే యువకుడిని భగవద్గీత బోధన ద్వారా మంచి మనిషిగా తీర్చిదిద్దే ఒక సందేశాత్మకమైన షార్ట్ ఫిలిం "గీత ఇస్ మై ఫ్రెండ్" ను ఆమె ఆవిష్కరించారు.ఆ విద్యా సంస్థల కరస్పాండెంట్ పీవీకే మణికుమార్, ఎంవిఎస్ శర్మ, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో షార్ట్‌ఫిల్మ్ ప్రత్యేక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించిన వంగల దాలినాయుడు, అజయ్ మహేశ్వరలను, కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-ఎడిటింగ్-దర్శకత్వం సతీష్ కుమార్ ఏగిరెడ్డి ని అభినందించారు. ఈ చిత్రం యూట్యూబ్ ఛానెల్‌లో స్ట్రీమింగ్ అవుతోందన్నారు.చిత్రానికి ప్రత్యేకతగా ఏ వన్ టెక్నాలజీతో సంగీతం సమకూర్చడం ఆకర్షణీయంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురానా మాట్లాడుతూ బంగారు జీవితానికి బాటలు వేసేది ఉపాధ్యాయులే అన్నారు. పిల్లల దినచర్యను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గమనించాలన్నారు. వారిని సన్మార్గంలో నడపాలన్నారు. సందర్భంగా ఉపాధ్యాయులకు అధ్యాపకులకు "టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో సమస్యలు వస్తాయన్నారు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మంచి మార్గదర్శకత్వం కోసం గురువులు, తల్లిదండ్రులను ఆశ్రయించాలన్నారు. ఏసమస్యనుంచైనా బయటపడటానికి ఆధ్యాత్మిక గ్రంథాల పఠనం అలవాటుగా చేసుకోవాలన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ ఏ గ్రంథమైన సమస్యల నుండి బయటపడి ఉన్నతమైన వ్యక్తిగా జీవించేందుకు ఉన్న స్థాయికి చేరుకునేందుకు దోహదపడతాయన్నారు. ఈమూవీలో భగవద్గీత మన జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో అద్భుతంగా చూపించారన్నారు. నేను కూడా మీలాగే విద్యార్థి దశ నుండే వచ్చానన్నారు. కష్టపడి చదివి, ఒక లక్ష్యం కోసం కేంద్రీకృత కృషి చేస్తే విజయాన్ని సాధించగలరన్నారు. భవిష్యత్తులో మీరు కూడా ఈ వేదికపై గౌరవ అతిథులుగా నిలుస్తారన్నారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకమన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలన్నారు. స్మోకింగ్, డ్రింకింగ్, గంజాయి, తదితర డ్రగ్స్ వినియోగం, బెట్టింగ్ తదితరు వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశలో వాటికి దగ్గరైతే జీవితం నాశనం అవుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంస్థల కరస్పాండెంట్ పివికే మణి కుమార్, ప్రిన్సిపాల్ ఎంవిఎస్ శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

104 జీతాలు తగ్గుదల, అరబిందో బకాయిల విడుదలపై వినతి అందజేత

విశాలాంధ్ర-బెలగాం : 104 ఉద్యోగుల సమస్యలు, జీతాలు తగ్గుదల గురించి, అరబిందో యాజమాన్య బకాయిల విడుదల గురించి 104 ఉద్యోగుల సంఘ నాయకులు శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్. భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ముంగిటకు వైద్య సేవలు అందించడంలో 104 సేవలు ఎంతో ప్రాముఖ్యతను దాటుకున్నాయని, అలాగే కూటమి ప్రభుత్వం కూడా 104 సేవలను మరింత మెరుగుపరచడానికి ప్రయత్నం చేసి నూతన యాజమాన్యాన్ని నియమించడం జరిగిందన్నారు. అలా నియమితులైన భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గతం నుంచి పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వేతనాలను తగ్గించడం జరిగిందని, దానిమీద వివరణ అడిగినా గత మూడు నెలల నుంచి సరైన సమాధానాలు ఇవ్వకుండా, యాజమాన్యం కలవడం గానీ మాట్లాడటం గానీ చేయడం లేదని కావున ఈ సమస్యలన్నిటిని రాష్ట్ర వైద్యశాఖ ఉన్నతాధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. అయిననూ ఎటువంటి మార్పు జరగలేదని కావున సెప్టెంబర్ 9వ తేదీ వరకు వివిధ రూపాల్లో మా సమస్యలను ప్రభుత్వ అధికారులకు మరియు ప్రతినిధులకు తెలియచేయటం జరుగుతుందన్నారు. అప్పటికి మా డిమాండ్లు పరిష్కారం కాకపోతే మా ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం నుండి తగ్గించిన జీతాలు బకాయిలతో సహా ఇప్పించాలని, నిత్యావసర ధరలకు అనుగుణంగా 104 ఉద్యోగులందరికి వేతనాలు పెంచాలని, మాజీ యాజమాన్యం అరబిందో సంస్థ నుండి బకాయలను, చట్టపరమైన చెల్లింపులను ఉద్యోగులకు చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, 104 ఉద్యోగులకు స్లాబ్ సిస్టమ్ అమలు చెయ్యాలని, 104లో పనిచేస్తున్న డిఈఓలకు ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జీతాలు ఇప్పించాలని, చట్ట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వాల్సిన క్యాజువల్ లీవులు, ఎర్న్ లీవులు, పబ్లిక్ హాలిడేస్, గుర్తింపు కార్డులు పేస్లిప్లు అమలు చేయాలని, వాహనాలకు సరిపడా సిబ్బందిని తక్షణం నియమించాలని, ఐఫర్ ఉద్యోగులను ఏర్పాటు చేయాలని, ఉద్యోగుల సమస్యలపై ప్రతినెల యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు మరియు ఉద్యోగ సంఘ ప్రతినిధులతో కలిపి గ్రీవెన్స్ ప్రతీ జిల్లా, జోనల్ మరియు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయాలని, కండిషన్లో లేని 104 వాహనాలను తక్షణం మార్పుచేసి ఎప్పటికప్పుడు రిపేర్లు పూర్తి చేయాలని, వాహనాలకు ఫిట్నెస్‌లు వెంటనే చేయించాలని, 104 ఉద్యోగులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ చట్టప్రకారం అమలు చేసి, ఇఎస్ఐ పరిధి దాటిన ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వివిధ కారణాల చేత విధుల నుండి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, 104 సర్వీస్ లను ప్రభుత్వమే నిర్వహించాలని, డ్రైవర్ మరియు డిఇఓలకు ప్రభుత్వ శాఖల నియామకాలలో వేయిటేజీ ఇచ్చి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

రేషన్ కోసం వృద్ధుల, వికలాంగుల పాట్లు

- డోర్ డెలివరీ చేయని డీలర్లు..?

- గిరిజన గ్రామాల్లో దారుణం..!

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: కార్డుదారుడికి ఇబ్బంది లేకుండా, సమయాను గుణంగా రేషన్ షాపులను తెరిచి, సక్రమంగా రేషన్ సరఫరా చేయాలని కూటమి ప్రభుత్వం హెచ్చరించినప్పటికీ డీలర్ల మాత్రం ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా వయస్సు పైబడిన వృద్ధులకు నిత్యవసర సరుకులను వారి వారి ఇంటి వద్దకు తీసుకువెళ్లి అందించాలని నిబంధన ఉన్నప్పటికీ ఏ ఒక్క డీలర్ కూడా దాన్ని ఆచరించడం లేదు. దీంతో వృద్ధులు, వికలాంగులు రేషన్ కోసం ఆయా డిపోల చుట్టూ పడిగాపులు కాస్తున్నారు. ప్రతి నెల 15వ తేదీ వరకు సక్రమంగా రేషన్ డిపోలను తెరిచి సమయానికి కార్డుదారులకు సరుకులను అందించాలి. అలాగే 65 ఏళ్లు దాటిన వృద్ధ కార్డుదారులకు నేరుగా వారి వారి ఇంటి వద్ద కెళ్ళి సరుకులు పంపిణీ చేయాలి. ఈ బాధ్యతలు ఆయా రేషన్ డీలర్లు నిర్వహించాల్సి ఉంది. అయితే డిపోల వద్ద సరుకులు ఇచ్చేందుకే తమ ఇవ్వ సమయం చాలడం లేదని ఇంకా వృద్ధులు వికలాంగుల ఇంటి వద్దకెళ్లి ఇంకేమి సరుకులు ఇస్తామని కొందరు డీలర్లు తెగేసి చెబుతున్నారు. నచ్చితే, కావాలంటే రేషన్ డిపోలకు వచ్చి బియ్యం ,ఇతర నిత్యవసర సరుకులు తీసుకువెళ్లాలని హెచ్చరికలు కూడా కొందరు డీలర్లు జారీ చేస్తున్నారని వృద్ధులు అంటున్నారు. మండలంలో ఉన్న చౌకదారి ధరల డిపోల డీలర్ల వ్యవహార శైలి మరి అధ్వానంగా ఉంది. మాయా డిపోలకు అనుసంధానం చేసి అనేక గ్రామాలు ఉన్నాయి ఆయా గ్రామాలు డిపో కేంద్రాలకు దూరంగా ఉండటంతో అక్కడి నుంచి సరుకుల కోసం రాకపోకలు చేసేందుకు కార్డుదారులకు రోజువారి పనిగా మారింది ఈ పరిస్థితుల్లో వృద్ధులు వికలాంగులు రేషన్ కోసం ఏవిధంగా డిపోలకు వస్తారో ప్రశ్నార్థకంగానే మారింది. కూటమి ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టిన కొత్తలో డీలర్లు మర్యాదగా కార్డుదారులతో ప్రవర్తిస్తూ ఇంటి వద్దకు తీసుకువెళ్లి సరుకులను అందించారు నెలలు గడుస్తున్న తరుణంలో డీలర్ల వ్యవహార శైలి బట్టబయలైంది వార్డుదారులతో దురుసుగా మాట్లాడటం, వృద్ధులకు కనీసం గౌరవం ఇవ్వకుండా బియ్యం కావాలంటే డిపో వద్దకే రావాలని, తాము మాత్రం ఇంటి వద్దకు రాలేమని అంటున్నారని మండలంలోని పెద బొండపల్లి పంచాయతీ పరిధిలో గల దెబ్బ గుడ్డి వలస గ్రామానికి చెందిన సిహెచ్ అప్పలస్వామి అనే వృద్ధుడు తెలిపాడు. సుమారు 70 ఏళ్ల వయసు పైబడి ఉంటానని తనకు కొత్తలోనే ఇంటికి రేషన్ తెచ్చి ఇచ్చారు తప్ప ఇప్పుడేమో రేషన్ కావాలంటే డిపోకు రావాలని డీలర్ అంటుందని వివరించారు. అలాగే గిరిజన గ్రామాల్లో పరిస్థితి అయితే మరి దారుణంగా ఉంది. రేషన్ కోసం వృద్ధాప్యంలో ఉన్న గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడి డిపోల వద్దకు వస్తున్నారు. కేవలం అధికారుల నిఘా లోపం మూలంగానే డీలర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారండి ప్రధాన ఆరోపణగా వినిపిస్తుంది. సంబంధిత సిఎస్‌డిటీలు ఎప్పటికప్పుడు దీనిపై డీలర్లకు సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇస్తే గాని పరిస్థితి గాడిలో పడదన్నది కార్డుదారుల వాదన.

మారుమూల గ్రామాలకు రోడ్లు మంజూరుకు జిల్లా ఇన్చార్జికి వినతి

విశాలాంధ్ర-జికె వీధి : గూడెం కొత్త వీధి మండలంలో 16 పంచాయతీ పరిధి చాలా గ్రామాల్లో రహదారులు నోచుకోక డోలి మోతలు గతి అవుతున్నాయని జీకే వీధి టిడిపి నాయకులు, పాడేరు టిడిపి కార్యాలయం నందు టిడిపి జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరుని కలిసి వినతి పత్రం అందజేశారు. డోలిమోతలు ఆగాలంటే రహదారుల సమస్య పరిష్కరించాలని, మారుమూల గ్రామాలకు రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ రహదారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆమె చెప్పడం జరిగిందని,టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, వైస్ ఎంపీపీ చొప్పగడ్డ ఆనందరావు, జనసేన పార్టీ వంచుల పంచాయతీ అధ్యక్షులు కూడా మధు కుమార్, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జికె వీధి ఎంపీటీసీ నాగమణి, నూకరాజు, రామకృష్ణ, జనసేన పార్టీ వంచుల పంచాయతీ అధ్యక్షులు కూడా మధు కుమార్, టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిగా వీరన్నపడాల్ సేవలు అభినందనీయం

వీరన్న పడాల్‌ను సత్కరించిన పిఆర్టియు.

చింతపల్లి : ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలంగా సేవలు అందించిన, అందిస్తున్న సేవలు అభినందనీయమని పిఆర్టియు నాయకులు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినంను పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవంలో భాగంగా స్థానిక గిరిజన సంక్షేమ విద్యా శాఖలో సుదీర్ఘ సేవలు అందించిన, అందిస్తున్న ఉపాధ్యాయులు సాగిన వీరన్న పడాల్ ను పి ఆర్ టి యు తరుపున చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరన్న పడాల్ మాట్లాడుతూ గడచిన 32 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా సుదీర్ఘ సేవలు అందించడం దానిని పి టీఆర్టియు గుర్తించి సన్మానించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యు వి గిరి, రాష్ట్ర కౌన్సిలర్ కొర్రు మత్యలింగం, జిల్లా మహిళా కార్యదర్శి రోబ్బ వెంకట రమణమ్మ, ఏపీ సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు కూడా సత్తిబాబు, కదుళ్ళ గిరిజ కరుణ కుమారి, సీనియర్ ఉపాధ్యాయులు తగ్గి త్రిమూర్తులు,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండల విద్యశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కలిసి విద్యావనరుల కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం జరిపారు, ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి కారం సత్యనారాయణ దొర మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ బడుల సంరక్షణకు, విద్యార్థుల అభివృద్ధి మరియు విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల యొక్క పాత్ర మరియు వారి యొక్క కృషి వెలకట్టలేనిదని మన మండలంలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు అందరూ కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. వారిలో ఉత్తమ సేవలు కనపరిచిన 18 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను పూలమాలలు వేసి, దుస్సాలువ కప్పి,జ్ఞాపిక, యోగ్యత పత్రాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జ్ఞాపికలను, శాలువాలను, యోగ్యత పత్రాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకు పార్లమెంట్ కన్వీనర్ (భారత జనతా పార్టీ) బోమిడి భారతి ఉపాధ్యాయుల పట్ల ఉన్నటువంటి ప్రత్యేక అభిమానంతో వారి ఆర్థిక సహాయంతో సన్మాన గ్రహీతలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, గిరిజన రాష్ట్ర సంఘం అధ్యక్షులు లోత రామారావు, బడదనాపల్లి ఎంపీటీసీ లోవలక్ష్మి మరియు యుటిఎఫ్ మండల నాయకత్వం. సహా అధ్యక్షులు జి శ్రీను, ప్రధాన కార్యదర్శి, మహిళా సహాధ్యక్షురాలు కోడూరు లోవరాజు, కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్ బాబు, జిల్లా పత్రిక కార్యదర్శి తీగల బొజ్జియ్య, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ దాసరి పైడిమల్లి, పత్రికా కార్యదర్శి టీ.వీ. ఎల్ ఎస్ మూర్తి, మండల కుటుంబ సంక్షేమ కార్యదర్శి బూడి శ్రీను బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు బీర బోయిన వెంకటలక్ష్మి, జిల్లా కౌన్సిలర్ పొట్టబోయిన రమణ మండల కార్యదర్శులు నీలాద్రి రాజబాబు, పుల్లి రామకృష్ణ, మిరియాల సత్యవతి, జోడి రాధ, సీనియర్ ఉపాధ్యాయులు తీగల నూక రత్నం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో...

జియ్యమ్మవలస : మండల కేంద్రమైన జియ్యమ్మ వలసలో గల శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్య సాయి మందిరంలో సీనియర్ ఉపాధ్యాయులు కర్రి అప్పలనాయుడు కు విశ్రాంత ఉపాధ్యాయులు దారపు రెడ్డి చిన్నం నాయుడు దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కోలక నాగరాజు సేవాసమితి సభ్యులు అంబటి వెంకటనాయుడు దత్తి సంగం నాయుడు దప్పు ఫణీంద్ర, సింహాద్రి చాణక్య తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : మండలం నవు గూడ గ్రామంలో అక్షరబ్రహ్మ యువ నిర్మాణ సేవా సంఘం) ఆధ్వర్యంలో తేది

05/09/2025న శుక్రవారం, ఏవైఎస్ కార్యాలయం నౌగడలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సవర భాష విద్యా వాలంటీరులు మరియు సిబ్బంది ఏవైఎస్-డైరెక్టర్ అయినటువంటి కే.కామేశ్వరరావు ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానం చేయడమైనది అని అక్షర బ్రహ్మ యువత తెలిపారు. ఈ కార్యక్రమంలో సవర పాపారావు, సవర చిన్నరాయుడు, సవర వెంకటరావు గార్లు పాల్గొన్నారు.

పాలకొండ : పాలకొండ నగర పంచాయతీ పరిధి 13 వ వార్డులో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులకు శుక్రవారం,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5,సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం భారతీయులకు అనువాయితీగా వస్తుందిఅందులో భాగంగా వార్డు కౌన్సిలర్ భాసూరు కాంతారావు,అభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వృత్తికే మన్నితెచ్చినటువంటి పాలవలస రమేష్ కుమార్, బచ్చు లక్ష్మీలకు ఘనంగా వారి గృహమునందు అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత ప్రాధాన్యతమైనదని ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి భవిష్యత్తు తరాలకు అందించే విధంగా రమేష్ కుమార్,లక్ష్మి కృషి చేస్తున్నారని కొనియాడారు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మాకు సత్కరించడం ఆనందదాయకమని కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా

వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నతమైన శిఖరాల అధిరోహించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయ సాధనకు కృషి చేయాలని వెల్లడించారు,ఈ కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు తుంబలి వాసుదేవరావు,కరకవలస నారాయణరావు కొండపల్లి రాంబాబు,పండురూ శ్రీనివాసరావు,పాలవలస కృష్ణ కుమార్,ఎస్ కే బుజ్జి,రావుపల్లి నిరోష్ కుమార్,లాఖాణపురం మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం ప్రతి విద్యార్థికి పర్వదినమని స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, జి బోడం నాయుడు లు అన్నారు. సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాకేనా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యు వి గిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ గురుపూజోత్సవంలో మండలంలోని వివిధ పాఠశాలలలో తమ బోధన ద్వారా సత్ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

విద్యార్థులు సత్ఫలితాలు సాధించుటలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బౌడు గంగరాజు, మాకేనా ట్రస్ట్ తరుపున మాకేనా సత్యనారాయణ పాత్రుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం: స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారంనాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావుకు వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, కళాశాల అధ్యాపకులంతా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అధ్యాపకులను అభినందించారు. ఉపాధ్యాయ దినోత్సవం గూర్చి కళాశాల అధ్యాపకులు కె రోజా,కొత్తాడ శంకరరావు, ఎన్ సత్యనారాయణ, ఎల్లంనాయుడు, శంకరరావు, పాల్గున రావు,వెంకటరమణ, బి. తిరుపతిరావు,శ్రీనివాసరావు, వైకుంఠ రావు, ఎం సౌజన్య, ఉమామల్లేశ్వరి, గౌరీ శంకర్రావు, టీ కిషోర్ కుమార్,నరేంద్ర, జగదీశ్వరరావు, హేమ సుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవ నాయుడు, నవీన్ కుమార్లు పాల్గొని తమ సందేశాలను వివరించారు.

విశాలాంధ్ర

అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం

పేజి : 3

శనివారం 6, సెప్టెంబరు 2025

విలీన మండల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి

విశాలాంధ్ర-ఎటపాక: శుక్రవారం రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష భాస్కర్ గారు పోలవరం విలీన మండలాలలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో గ్రామాలలో పర్యటించి గోదావరి వరద బాధితులను పరామర్శించి ఓదార్చి వారికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయం చేస్తానని భరోసా కల్పించడం జరిగింది .అదేవిధంగా ఏటపాక మండల సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు ,పాటి చలపతి , తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ , వి ఆర్ పురం మండలం వడ్డిగూడెం గ్రామంలో ఎంఎల్ఏ మిరియాల శిరీష భాస్కర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఏటపాక మండల సమస్యలను ఎంఎల్ఏ కి వివరించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుట్టి రమేష్ బాచినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

‘రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం’ అంటూ రైతులకు అన్యాయం చేస్తారా?

జీకే వీధి వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర-జీకే విధి : మండలంలో ప్రతి రైతుకి విత్తనాలు యూరియా అందేలా చూడాలని వైసిపి నాయకులు కోరారు.ప్రస్తుతం మండలం మొత్తానికి సుమారు 250 యూరియా బస్తాలు దిగుమతి చేశారని ఒక్క జీ.కే వీధి పంచాయతీలోనే మొత్తం 56 గ్రామాలు ఉన్నాయని 90 యూరియా బస్తాలు ఎన్ని పంచాయతీలకు సరిపెడతారని ఈ లెక్కన చూస్తే ఊరికి ఒక్క బస్తా కూడా రాని పరిస్థితి అని అన్నారు. మరియు అన్నదాత సుఖీభవ పేరున మొదటి విడత కింద ?7,000 ఇవ్వవలసి ఉండగా చాలామంది రైతులకు 2000 రూపాయలు మాత్రమే పడ్డాయని మిగతా 5000 ఎవరి ఖాతాలో పడ్డాయని ప్రశ్నించారు.ఇలా అన్నింట్లో అరాకొరగా ఇస్తే అసలైన రైతులకు లబ్ధి చేకూరకుండా కూటమి నాయకులే పంచుకుంటారని అన్నారు.’రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవంగా ఏ రైతుకు న్యాయం చేయలేదని కూటమిపాలనకు ఇది చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. వైసీపీ

ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పంచాయతీకి సరిపడా విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూసుకున్నామని ప్రస్తుతం మండలం మొత్తంలో మూడు స్టాక్ పాయింట్లు పెట్టడం సరైనది కాదని ఇప్పటికైనా రైతులందరికీ చిక్కుళ్ళు విత్తనాలు అందించకపోతే రైతుల పక్షాన ఆందోళన ఉద్యమ కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్, మండల కార్యవర్గ సభ్యులు కొత్తూరు గంగరాజు, జీ.కే విధి ఉపసర్పంచ్ కొర్ర రాంబాబు, సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణరావు, లొంజా గణపతి తదితరులు పాల్గొన్నారు.

మరిపివలస పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని మరిపి వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఓలేటి తవిటి నాయుడు, స్కూల్ అసిస్టెంట్ కలిపిండి రమేష్ లకు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారంనాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే విజయ్ చంద్ర, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , జిల్లా విద్యాశాఖ అధికారి రాజ్ కుమార్ తదితరులు చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాల అభివృద్ధి రోల్ పెంచుడం, కమ్యూనిటీ సహకారంతో అనేక కార్యక్రమం లు చేపట్టినందుకు, విద్యా ప్రమాణాలు పెంచినందుకు అవార్డులు అందుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన వారిద్దరిని హెచ్ఎం జి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సురేష్, రాజు లక్ష్మి నారాయణ, ప్రసాదరావు ఉమా , వెంకట లక్ష్మి మాలతి, శంకరావ్, చిన్నంనాయుడు, ఎస్సీ బాలికల వసతిగృహం వార్డెన్ గౌరీశ్వరి, మరియు గ్రామపెద్దలు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

ఘనంగా మదర్ థెరిసా 28వ వర్ధంతి

విశాలాంధ్ర-అడ్డతీగల : స్థానిక మండల కేంద్రంలో గల మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మదర్ తెరిసా సేవా సంఘం కమిటీ నెంబర్ చోడిశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో 28వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంగేటి సత్తిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు బీర బాలయోగి,యువజన నాయకుడు మడకంపైడయ్య దొర, చెల్లం దాస్ మొదలగు వారు పాల్గొన్నారు.